దోస్త్ షెడ్యూల్ విడుదల

- ఫేజ్-1 రిజిస్ట్రేషన్ ఈ నెల 28 నుంచి
- షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య పాపిరెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఈ విద్యా సంవత్సరానికి (2020-21) దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ) షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. గురువారం మండలి ఛైర్మన్ ఆచార్య పాపిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్, వైస్ ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొ. లింబాద్రి, మండలి వైస్ ఛైర్మన్ ప్రొ. వెంకటరమణ, సెక్రటరీ శ్రీనివాస రావు, గజేంద్రబాబు తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆచార్య పాపిరెడ్డి మాట్లాడు తూ... బీఏ, బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీసీఏ, బీబీఎం కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ సహకరించనుందన్నారు. రాష్ట్రంలోని ఏ విశ్వ విద్యాలయం లోనైనా (ఉస్మాని యా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దోస్త్ వెబ్‌సైట్ https://dost.cgg.gov.in ద్వారా సేవలను అందిస్తుందన్నారు.

ప్రవేశాలు కోరే విద్యార్థులు వెబ్‌సైట్‌లో తమ ఇంటర్మీడియట్ హాల్‌టికెట్ నంబరు ద్వారా లాగిన్ అయ్యాక పేరు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థి మొబైల్ నంబరు ఆధార్ నంబరుకు లింక్ చేసి ఉంటే... నేరుగా తమ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొబైల్‌కు ఆధార్ నంబరు అనుసంధానం కాకపోతే... విద్యార్థి/విద్యార్థిని లేదా వారి తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌ను విద్యార్థి ఆధార్‌తో లింక్ చేయాలన్నారు. నమోదు కోసం దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ లేదా మీ సేవా సెంటర్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఒకటి/ఎక్కువ వివ్వ విద్యాలయాల్లో అన్ని కళాశాలలు, కోర్సుల్లో ప్రవేశానికి నమోదు చేసుకునేం దుకు ఒకసారి రూ.200ను క్రెడిట్/డెబిట్ /నెట్ బ్యాంకింగ్ /టీ. వాలెట్ ద్వారా చెల్లించొచ్చని పాపిరెడ్డి తెలిపారు.

ఇతర వివరాల కోసం పైన పేర్కొన్న దోస్త్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఫేజ్ -1, 2, 3లలో ఇప్పటికే ఆన్‌లైన్‌లో తమ సీట్లను ధృవీకరించిన విద్యార్థులు కళాశాలలకు 8.10.2020 నుంచి 12.10.2020కు రిపోర్టు చేయాలి.

సెమిస్టర్-1 క్లాసుల ప్రారంభ తేదీలు తర్వాత ప్రకటిస్తామని నిర్వహకులు తెలిపారు.

ప్రవేశాల ప్రక్రియ సందర్భంగా పేర్ల నమోదుకు మీ సేవ సెంటర్లకు స్వయంగా హాజరుకాలేని వారు స్మార్ట్ ఫోన్ ద్వారా ఆ సేవలను పొందొచ్చని దోస్త్ కన్వీనర్ తెలిపారు. ప్రభుత్వ టీ.యాప్ ఫోలియో ద్వారా పేరు, పుట్టిన తేదీ, ఇంటర్మీడియట్ హాల్ టికెట్ నంబరుతోపాటు సెల్ఫీ ఫోటో పంపించాలన్నారు.

దోస్త్ ప్రవేశాల ప్రకటన 20.8.2020

ఫేజ్-1 రిజిస్ట్రేషన్ రూ.200తో	24-8-2020 నుంచి 7-9-20
ఫేజ్-1 వెబ్ ఆప్షన్లు	29.8.2020 నుంచి 8.9.2020
ప్రత్యేక విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన	3-9-2020 నుంచి 4-9-2020
ఫేజ్-1 సీట్ల కేటాయింపు	16.9.2020
ఫేజ్-1 విద్యార్థుల ఆన్‌లైన్ రిపోర్టింగ్	17.9.2020 నుంచి 22.9.2020
ఫేజ్-2 రిజిస్ట్రేషన్ రూ.400 ఫీజుతో	17.9. నుంచి 23.9.2020 వరకు
ఫేజ్-1 వెబ్ ఎంపికలు	17.9.20 నుంచి 23.9.2020
ప్రత్యేక విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన	21.9.2020న
ఫేజ్-2 సీట్ల కేటాయింపు	28.9.2020
విద్యార్థుల ఆన్‌లైన్ రిపోర్టింగ్	28.9.20 నుంచి 2.10.2020
ఫేజ్-3 రిజిస్ట్రేషన్ రూ.400తో	29.9.20 నుంచి 3.10.2020
వెబ్ ఎంపికలు	28.9.20 నుంచి 3.10.2020
ప్రత్యేక విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన	30.9.2020
ఫేజ్3 సీట్ల కేటాయింపు	8.10.2020
ఫేజ్-3 విద్యార్థుల ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్	8-10.20 నుంచి 10.10.20 వరకు

సర్పంచ్, గ్రామకార్యదర్శి నిర్బంధం

- పంచాయతీ కార్యాలయంలో బంధించిన సర్పంచ్ భర్త

వికారాబాద్, ప్రభన్యూస్ : రెండు రోజుల క్రితమే మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు లేదా కుటుంబ సభ్యులు పెత్తనం సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని పంచాయతీ రాజ్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో మాత్రం మహిళా ప్రజాప్రతినిధుల పరిస్థితి ఎలా ఉంది అని చెప్పడానికి జిల్లాలోని ఒక గ్రామ పంచాయతీలో చోటుచేసుకున్న ఈ ఘటన అద్దం పడుతోంది. వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కుల్వ శివలీలతో పాటు గ్రామ కార్యదర్శి పరమేష్, మరో ఇద్దరు మహిళా వార్డు సభ్యులు మాణిక్యమ్మ, లక్ష్మీలను పంచాయతీ కార్యాలయం లోనే నిర్బంధిం చారు. వీరిని నిర్బంధించింది ఎవరో కాదు.. సాక్షాత్తు గ్రామ సర్పంచ్ భర్త కుల్వ మల్లేషం కావడం గమనార్హం. దాదాపు గంట పాటు పంచాయతీ కార్యాలయం లోనే వీరిని బంధించి బయటి నుంచి సర్పంచ్ భర్త తాళం వేశారు. గ్రామంలో గత కొద్ది మాసాలుగా చేస్తున్న పల్లెప్రగతి పనుల బిల్లులను మంజూరు చేయడం లేదని పేర్కొంటూ గ్రామ సర్పంచ్..కార్యదర్శిని నిర్బంధించినట్లు సర్పంచ్ భర్త కుల్వ మల్లేషం పేర్కొన్నారు. ఈ గ్రామ పంచాయతీలో ఉపసర్పంచ్ లేకపోవడంతో ఒకవార్డు సభ్యురాలికి సంయుక్త చెక్ పవర్‌ను జారీ చేశారు. సర్పంచ్ భర్త చేసిన పనులకు బిల్లులు జారీ చేసేందుకు చెక్కుపై సంయుక్త చెక్‌పవర్ కలిగి ఉన్న వార్డు సభ్యురాలు సంతకం పెట్టడం లేదని సమాచారం. బిల్లుల కోసం పలుమార్లు అడిగి విసుగెత్తిపోయిన సర్పంచ్ భర్త గురువారం పంచాయతీ కార్యాలయంకు సమావేశం నిమిత్తం వచ్చిన సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి మరో ఇద్దరు వార్డు సభ్యులను నిర్బంధించారు. తన చేతిలో బిల్లులు జారీ అధికంగా లేదని గ్రామ కార్యదర్శి సర్దిచెప్పడంతో గంట తరువాత బయటి నుంచి వేసిన తాళంను సర్పంచ్ భర్త తీయడంతో అందరూ బయటపడ్డారు.

ప్రాంతాల మధ్య వివక్ష తగదు

- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని విస్మరించిన కేసీఆర్
- కృష్ణాబోర్డు ఛైర్మన్‌కు ఎంపీ రేవంత్‌రెడ్డి వినతిపత్రం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అన్ని అనుమతులు పొంది, ఎలాంటి వివిదాలకు తావులేని నికర జలాలతో కూడిన నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీ రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టును పక్కన పెట్టడం వల్ల పాలమూరు ప్రాంతంపైన వివక్ష చూపుతున్నట్లుగానే ఉందని, ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన కృష్ణారివర్ బోర్డు ఛైర్మన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇదే అంశంపై సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలకుడికి పక్షపాతం ఉండొద్దని, ప్రాంతాల మధ్య వివక్షత చూపొద్దని, అయితే సీఎం కేసీఆర్ మాత్రం దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం కృష్ణానదిపైన అక్రమ ప్రాజెక్టులు కడుతున్నా కేసీఆర్ స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రూ. 1450.51 కోట్లు కేటాయించి పూర్తి చేస్తే 1.07 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వొచ్చన్నారు. రోశయ్య హయాంలో జీఓ 69 ద్వారా రూ. 133.86 కోట్లు విడుదల చేశారని ఆయన తెలిపారు. ' మీ పనులు మీరు చేసుకోండి.. మేం చూసి చూడనట్లు వ్యవహరిస్తాం ' అని ఏపీ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ పూర్తిగా సహకరిస్తున్నారని ఎంపీ రేవంత్‌రెడ్డి విమర్శించారు.

50 ఏళ్లు నిండినవారికి పెన్షన్ హామీ ఏమైంది?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : యాభై ఏడేళ్ల వయసు నిండిన వారికి రూ. 3016 పెన్షన్లు ఇస్తామన్న హామీని సీఎం కేసీఆర్ మర్చిపోయా రని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన నిలదీశారు. గురువారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడా రు. ప్రతి ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కొత్త అవతారం వేస్తున్నాడని, ప్రజలు కూడా అదే నమ్ముతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టో బైబిల్; ఖూరాన్, భవగద్గీత అన్న కేసీఆర్ ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అబద్దాన్ని నిజమని నమ్మించేచాతుర్యం ఉన్న నాయకుడని ఆయన ఆరోపించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఈడీ దృష్టి

- విచారణ ముమ్మరం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఈడీ దృష్టి పెట్టింది. దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్న చైనా కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగింది. రూ.11 వందల కోట్లను అక్రమంగా దేశ ప్రజల నుంచి కాజేసిన చైనా కంపెనీలపై కేసు నమోదు చేసింది. హైదరాబాద్ కేంద్రంగా బయటపడ్డ ఆన్‌లైన్ బెట్టింగ్ స్కాంపై విచారణ ముమ్మరం చేసింది. సమగ్ర దర్యాప్తుకు ఈడీ అధి కారులు రంగంలోకి దిగారు. ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌లో చైనా కంపెనీలు పెద్ద ఎత్తున బెట్టింగులు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా కలర్ ప్రిడిక్షన్ పేరుతో ఈ గేమ్స్ ఏర్పాటు అయ్యాయి. ముందుగా చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, తర్వాత పెద్ద మొత్తంలో కొల్లగొడుతున్నారు. దీనిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చైనాకు చెందిన వ్యక్తితోపాటు ఇద్దరు భారతీయులను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఏసీబీ వలలో అవినీతి అధికారి

- రూ. 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సూపరింటెండెంట్



ఉమ్మడిరంగారెడ్డి ప్రభన్యూస్ బ్యూరో : భూమికి సంబంధించి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు ఐదువేలు డిమాండ్ చేశాడు. చిన్న పనికి కూడా అంత డబ్బా అని రైతు బతిమిలాడినా ఆయన మనస్సు కరగ లేదు. ఐదువేలు ఇస్తేనే సర్వే కాఫీ ఇస్తానని తేల్చి చెప్పాడు. చేసేదేమి లేక అందుకు రైతు ఇప్పుకున్నాడు. అవినీతి అధికారి భరతం పట్టాలని భావించి ఏసీబీ అధికారులను ముందుగానే ఆశ్రయించాడు. అనుకు న్నట్లే రైతునుంచి ఐదువేల లంచం తీసుకుంటుండగాఏసీబీ అధికా రులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇది రంగారెడ్డి కలెక్టరేట్‌లోని సిల్వర్‌జూబ్లీ భవనంలోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డు కార్యాలయంలో గురువారం జరిగింది. మణికొండ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డికి శంషాబాద్‌లో వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమికి సంబంధించి సర్వే చేయించాడు. సర్వేకు సంబంధించిన వివరాల కోసం సర్వే అండ్ ల్యాండ్ రికార్డు కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డిని ఆశ్రయించాడు. సర్వే రిపోర్టు వివరాలు ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో రైతు వెంకటేశ్వర్‌రెడ్డి ఏసీబీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశాడు.

సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీనే నాంది

- టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ పాలనపై చెరగని ముద్ర వేశారని టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం కల్పించడం కోసం 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. రాజీవ్‌గాంధీ 76వ జయంతి సంద ర్భంగా పంజాగుట్టలోని ఆయన విగ్రహానికి, గాంధీ భవన్, సీఎల్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు ఉత్తమ్, భట్టి విక్రమార్క, వి. హనుమంతరావు, జానారెడ్డి, పొన్నా ల లక్ష్మయ్య, ఎమ్మెల్యే జగ్గారెడ్డి , సంపత్ కుమార్, అంజన్‌కుమార్ యాదవ్, మల్లు రవి, బొల్లు కిషన్, ప్రేమ్‌లాల్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడు తూ 40 ఏళ్ల వయసులోనే ప్రపంచం ఆశ్చర్య పోయే విధంగా చిన్న వయసులోనే రాజీవ్ గాంధీ ప్రధాని బాధ్యతలు చేపట్టారనిన తెలిపారు. దేశ అభివృద్ధికి సైన్స్, సాంకే తికత ప్రాము ఖ్యతను గుర్తించి ప్రోత్సహిం చారని ఆయన వివరిం చారు. పం చాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసిం దుకు 72వ రాజ్యాంగ సవరణలు తీసు కొచ్చారని తెలి పారు. మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ వాడ కంలో మన దేశం మొదటిస్థానంలో ఉండటానికి రాజీవ్ తీసుకొ చ్చిన సాంకేతిక విప్లమే కారణ మన్నా రు. గాంధీ, నెహ్రూ కుటుంబాలు చేసిన సేవలను మోడి ప్రభు త్వం తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. కశ్మీర్ విషయంలో నెహ్రూను హోం మంత్రి అమిత్‌షా తక్కువ చేసి మాట్లా డటం సరికాద న్నారు. రాష్ట్రంలో త్వరలో వచ్చే జీహెచ్ ఎంసీ, వరం గల్, ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కొన్ని కులాలే పరిపాలన, ప్రజాస్వామ్యాన్ని నడిపిస్తున్నాయి

- శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కొన్ని కులాలే పరిపాలన , ప్రజాస్వామ్యాన్ని నడిపిస్తున్నాయని శాసన మండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వందేళ్ల క్రితం ఏర్పడిన కుల రక్కసి పునాదులే ఇప్పటికి పరిపాలనను కొనసాగంచడం.. బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న రాజకీయ దాడేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన నారాయణగురు జయంతి వేడుకలకు స్వామిగౌడ్ హాజరై మాట్లాడారు. దేశంలో గుడి, బడి నాడు కొంత మందికే పరిమితం కావడం వల్ల బడుగు, బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యారని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితి మొదటికి వచ్చిందని, అందుకు నారాయణ గురును గుర్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. కుల రక్కసి తన వికృత రూపాన్ని ప్రదర్శిస్తూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నదని స్వామిగౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణగురు ఆశయాలను బడగు, బలహీన వర్గాల ప్రజలకు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన సూచించారు.

సీఎం ఆలోచనకు దీటుగా పనిచేద్దాం

- టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కారెం రవీందర్

హైదరాబాద్, ఆంధ్ర ప్రభ : సీఎం ఆకాంక్షలకు అనువుగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ పేర్కొంది. ఆధ్వర్యంలో నీటిపారుదల ఆఫీసర్స్ యూని యన్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీ సర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీం దర్ మాట్లా డుతూ నీటిపారుదల శాఖను జల వనరుల శాఖ పేరు మార్చడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జలవనరుల శాఖలో పోస్ట్ పెంచడం అలాగే శాఖ బలోపేతం చేస్తూ జలవనరుల శాఖ ద్వారా తెలంగాణను సస్యశ్యామలం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. పని చేస్తున్న ఉద్యోగులు అందరూ కూడా ఆ శాఖ బలోపేతానికి తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇప్పుడు వరకు శక్తివం చన లేకుండా పనిచేసి మంచి పేరు తీసుకొచ్చింది అని కొనియాడారు. నీటి పారుదల శాఖ జన వరుల శాఖ పునర్వ్యవస్థీ కరిచ డంపై కొత్తగా చీఫ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ కార్యాలయాల ఏర్పా టుపై సంతోషం వ్యక్తం చేశారు.దేశంలోనే అత్యంత పటిష్టంగా తయారు చేయడానికి సహాయ సహకారాలు ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

తెలంగాణ సమాజమంతా అండగా ఉంటుంది

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కరోనా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ విమర్శిం చారు. కరోనా కేసులను గుర్తించి చికిత్సను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఈ సమయంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై తెలంగాణ ప్రజల గొంతుకగా మారారని ఆయన పేర్కొన్నారు. ఇదే అంశంపై గురువారం ఆయన గవర్నర్‌కు లేఖ రాశారు. కోవిడ్ పరీక్షల కోసం రోజూ వందల మంది ఆసుపత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారని గవర్నర్‌కు రాసిన లేఖలో లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం గవర్నర్ చేస్తున్న పోరాటానికి తెలంగాణ సమాజమంతా అండగా ఉంటుందని ఆయన వివరించారు. గవర్నర్ తమిళిసైపై టీఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డిచేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థకు గవర్నరే అధిపతి అనే విషయం ఎమ్మెల్యేకు తెలియకపోవడం శోచనీయమని, ఆయన ఒక నిరక్షరాస్యుడుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కోవిడ్ -19 లోపాలను మాత్రమే ఎత్తి చూపారని ఆయన వివరించారు.

గవర్నర్‌పైనా ఎదురుదాడేనా?

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర గవర్నర్‌పై టీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలను మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఖండించారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కరోనా పరీక్షలు పెంచాలని ప్రభుత్వానికి గవర్నర్ చేసిన సూచనలను జీర్ణించుకోలేని స్థితిలో ఉండి ఎదురుదాడికి దిగడం టీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు చేస్తే.. టీఆర్ఎస్ నాయకులు ఒక పార్టీ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నారని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మంద కృష్ణ మాదిగ అన్నారు.కరోనా అంటే నాకేంటని ప్రజలను గాలికి వదిలేసినా..? గవర్నర్‌గా ఆమె పాత్రను పోషిస్తూ ప్రజలను రక్షించే దిశగా పర్యవేక్షణ చేస్తున్నారని ఆయన వివరించారు.

నాసిరకం కాలువల నిర్మాణం..

కాంట్రాక్టర్ల పనితీరుపై ఆడిట్ చేయాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో వరద కాలువల నిర్మాణం నాసిరకంగా ఉందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు ఆరోపించారు. కాలువల నిర్మాణం, కాంట్రాక్టర్ల పనితీరుపై ఆడిట్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద ప్రాంతాల్లో సీపీఎం బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్తాయిలో పరిస్థితిని తెలుసుకున్నాయన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, బీ. వెంకట్, టీ. జ్యోతితో కలిసి మాట్లాడారు. కరీనంగర్‌లో మూడు మండలాలు, పది గ్రామాల్లో తాను స్వయంగా పర్యటించినట్లు చెప్పారు. ముంపు ప్రాంతాల్లో ఎక్కువగా దళితులు, బలహీనవర్గాలకు చెందిన వారు పంటలు నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటి వరకు పంట నష్టాన్ని అంచనా వేయలేదని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలనిడిమాండ్ చేశారు.

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎన్ఐటి నెం. 15/జిహెచ్ఎంసి/ఎంఎచ్/ఇఇ/2020-21
పనిపేరు: బాక్స్ డ్రెయిన్, సిసి రోడ్డు, భవనము పనులు, ఎస్‌డబ్ల్యుడి. అంచనా మొత్తం: రూ.119.40 లక్షలు. బిడ్డు స్వీకరించుటకు ప్రారంభ తేది / చివర తేదీ & సమయం: 24-08-2020న మ.గం. 03.00 నుండి 27.08.2020న మ.గం.3.00 వరకు. అధికారి పేరు & చిరునామా : కార్యనిర్వాహక ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట సర్కిల్-23. సెల్ నెం.9849906758. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట డివిజన్-23
Ro No.4184-PP/CL/Advt/1/2020-21, Dt. 20.08.2020

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎన్ఐటి నెం. 25 & 26/ఇఇ/జిహెచ్ఎంసి/డివిజన్-21/2020-21 (ఐటం నెం.1&2)
తేది: 18.08.2020
పనిపేరు: వివిధ రకాల మరుగుదొడ్ల యొక్క నిర్వహణ. బిడ్డు స్వీకరించుటకు ప్రారంభ తేది / చివర తేదీ & సమయం : 21-08-2020న ఉ.గం. 10.00 నుండి 28.08.2020న మ.గం.3.00 వరకు. అధికారి పేరు & చిరునామా & ఫోన్ నెం.: ఇఇ, డివిజన్-21, 040-23033163. తదుపరి వివరాల కొరకు ghmc.gov.in వద్ద పరిశీలించగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ డివిజన్-21, జిహెచ్ఎంసి
Ro No.4191-PP/CL/Advt/1/2020-21, Dt. 20.08.2020

GAYATRI PROJECTS LIMITED
Regd.& Corp.Office: 6-3-1090, B-1, TSR Towers, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500 082. Telangana, INDIA. Tel: 040-2331 0330, 2331 4296 ;
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN: L99999TG1989PLC057289
ప్రకటన
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క 47(1) తో చదవబడే రెగ్యులేషన్ 29 ననుసరించి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా జూన్ 30, 2020తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం గురువారం, ఆగస్టు 27, 2020న కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద జరుగుతుంది.
ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com పై కూడా లభించును.
For GAYATRI PROJECTS LIMITED
Sd/-
(CHETAN KUMAR SHARMA)
Company Secretary & Compliance Officer
Place:Hyderabad
Date :August 20, 2020

Divi's Laboratories Limited
CIN: L24110TG1990PLC011854
Regd. Office: 1-72/23(P)/DIVIS/303, Divi Towers, Cyber Hills, Gachibowli, Hyderabad – 500 032. Ph: 040-23786300
E-mail: mail@divislabs.com URL: www.divislabs.com
వాటాదారులకు 30వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్‌క్లోజర్ తేదీల యొక్క ప్రకటన
దివీస్ లాబరేటరీస్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ